# రసాభాసగా "జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్

-సమస్యలపై చర్చించకుండానే అర్థాంతరంగా ముగిసిన సమావేశం
-మేయర్,డిప్యూటీ మేయర్ రాజీనామాకు బిఆర్ఎస్ డిమాండ్
-ఎంఐఎం,బిజెపి కార్పొరేటర్ల మధ్య బాహాబాహీ






**హైదరాబాద్,జూలై 6,(ప్రభాతవార్త):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదవ కౌన్సిల్ సమావేశం అర్థాం తరంగా ముగిసింది. పార్టీ ఫిరాయించిన మేయర్, డిప్యూటీ మేయర్ రాజీనామాకు బిఆర్ఎస్ కార్పొరేటర్లు పట్టుబట్టగా తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందంటూ బిజెపి కార్పొరేటర్లు నిరసనకు దిగారు. అలాగే బిజెపి ఎంఐఎం, కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చేసుకోవడం సభలో ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం, ప్లకార్డులు చించివేతతో ఎజెండాలోని ఏఅంశాన్ని చర్చించకుండానే మేయర్ విజయలక్ష్మీ సభను వాయిదా వేశారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, కార్పొరేటర్లతోపాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా మాజీ మంత్రి తలసాని, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, గ్రేటర్‌పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కమిషనర్ అమ్రపాలితోపాటు ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్లు హాజరయ్యారు. సభ ప్రారంభమైన 5నిమిషాలకే మేయర్ ప్రసంగిస్తుండగా బిఆర్ఎస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పార్టీ ఫిరాయించిన మేయర్, డిప్యూటీ మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోడియం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.దీంతో బిఆర్ఎస్ కార్పొరేటర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్ సభను 15నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం తిరిగి సభ ప్రారంభం కాగా బిజెపి కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇటీవల మరణించిన కార్పొరేటర్లకు సంతాపం తెలుపకుండా నేరుగా మేయర్ ఎలా ప్రసంగిస్తారని ప్రశ్నించారు. బిజెపి,బిఆర్ఎస్ కార్పొరేటర్లు పోడియం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేయడంతో మేయర్ సభను మరోసారి 5నిమిషాలు వాయిదా వేశారు. ఐదునిమిషాల తర్వాత ప్రారంభమైన సభలో ఎమ్మెల్సీ వాణిదేవి బిఆర్ఎస్ తరపున కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు సంతాపం ప్రకటించారు. ఎర్రగడ్డ కార్పొరేటర్ సబీనా బేగం, కాంగ్రెస్ సీనియర్ నేత డి.శ్రీనివాస్ మరణానికి సంతాపం ప్రకటిస్తూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆరత్వాత కౌన్సిల్ ఎజెండా వారీగా చర్చను ప్రారంభించగా బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు మరోమారు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడిచినా డివిజన్లలో సమస్యలు పరిష్కారం కావడం లేదని ,బిఆర్ఎస్ కార్పొరేటర్లు నిధులు కేటాయించకుండా ఆపేశారని ,అధికారుల చుట్టూ తిరిగితే మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి లేఖ తీసుకురావాలని కోరుతున్నట్లు బిఆర్ఎస్ కార్పొరేటర్ మన్నెకవిత సభదృష్టికి తీసుకురావడంతో మళ్ళీ గందరగోళం నెలకొంది.

**అధికారుల తీరుపై బిఆర్ఎస్, బిజెపి ధ్వజం ..**
టివిరామం తర్వాత ప్రారంభమైన సభలో ఉద్రిక్త త నెలకొంది. నగరంలోని వరదనీరు, తాగునీటి సమస్యలపై తమ బిజెపి, బిఆర్ఎస్‌లు తమ వాణిని గట్టిగా వినిపించే ప్రయత్నం చేశాయి. జలమండలి ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వల్ల నగరంలోని చాలాప్రాంతాల్లో తాగునీరు కలుషితం అవుతుందని, సమ్యను పరిష్కరించాల్సిన అధికారులు కౌన్సిల్ సమావేశానికి ఎలా గైర్హాజరవుతారని కార్పొరేటర్లు మేయర్ నిలదీశారు. ఈసందర్భంగా పోడియం చుట్టుముట్టి వాటర్‌వర్క్స్ ఎండీ రావాలని నినాదాలు చేశారు. అలాగే సంబంధిత అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో జోక్యం చేసుకున్న కమిషనర్ అమ్రపాలి సమాధానం చెప్పేందుకు యత్నించినా పట్టించుకోకుండా తమ నిరసనను కొనసాగించారు.

**బిజెపి -ఎంఐఎం కార్పొరేటర్ల బాహాబాహీ**
కాంగ్రెస్, బిఆర్ఎస్,ఎంఐఎం ఒక్కటే అంటూ బిజెపి కార్పొరేటర్లు ప్రదర్శించిన ప్లకార్డులపై ఎంఐఎం అభ్యంతరం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగింది. దీంతో ఎంఐఎం, బిజెపి కార్పొరేటర్ల మధ్య సభలో కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. పలువురు కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకుంటూ కొట్టుకునేంత పనిచేశారు. ఈనేపథ్యంలో బిజెపి కార్పొరేటర్ చేతిలో ఉన్న ప్లకార్డులను ఎంఐఎం కార్పొరేటర్ బలవంతంగా తీసుకుని వాటిని చించి వెల్‌లోకి విసిరారు. దీంతో కార్పొరేటర్ల తీరుపై మండిపడ్డ మేయర్ విజయలక్ష్మీ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం తీరుపై బిఆర్ఎస్, బిజెపి ఎక్స్‌అఫిషియే సభ్యులు అంతృప్తి వ్యక్తం చేశారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి, మేయర్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే జిహెచ్ఎంసిపై సమీక్షించి ప్రజాసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**సభ నిర్వాహణకు బిఆర్ఎస్ బిజెపి సహకరించలేదు : మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ**
సభను సజావుగా నిర్వహించేందుకు బిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు సహకరించలేదని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ఆరోపించారు. సభ వాయిదా అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె హైదరాబాద్ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నాయని అయినప్పటికీ సమస్యలపై ప్రస్తావించకుండా బిఆర్ఎస్, బిజెపి సభ్యులు రాజకీయం చేస్తున్నారన్నారు. కమిషనర్‌తోపాటు అందరూ కొత్త అధికారులు వచ్చారని అయినా వారిని పట్టించుకోకుండా వ్యవహరించడం సరికాదన్నారు. తాను కౌన్సిల్ ఎప్పుడు కూడా ఒకపార్టీ మాట వినలేదని అందరికీ సమాన అవకాశాలు కల్పించానన్నారు. ఈరోజు జరిగిన దానికి తాను చాలా అవమానంగా భావిస్తున్నానన్నారు. తమను రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నసభ్యులు టిడిపి నుంచి టిఆర్ఎస్‌లో చేరి మంత్రులైన వారి గురించి ఎందుకు మాట్లడటం లేదని దుయ్యబట్టారు.

**గత ప్రభుత్వంలాగే ఈప్రభుత్వం వ్యవహరిస్తుంది : ఈటెల రాజేందర్**
పార్టీ ఫిరాయింపులపై గత ప్రభుత్వం చేసిన విధంగానే ఈప్రభుత్వం వ్యవహరిస్తుందని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపించారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఈటెల ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. 2/3 మెజార్టీ లేకుండానే మేయర్ డిప్యూటీ మేయర్లను కాంగ్రెస్‌పార్టీలో చేర్చుకున్నారు. అందువల్లే కౌన్సిల్‌లో ఈగందరగోళం నెలకొంది. హైదరాబాద్‌నగర అభివృద్ధికి మా ఎజెండా మాకుంది. మురికికూపాలు లేకుండా దోమల వ్యాప్తి చెందకుండా ఆరోగ్యకరమైన వాతావరణం కోసం మేం పోరాటం చేస్తాం.ఇప్పుడు కౌన్సిల్‌లో జరిగిన పరిస్థితి చూస్తే భవిష్యత్‌లో మరింత దిగజారే అవకాశం కనిపిస్తుంది అని ఈటెల పేర్కొన్నారు.



# హైదరాబాద్ వార్త

## రహదారులపై పేరుకుపోతున్న వ్యర్థాలు

### -దోమల విజృంభణ.. ప్రభలుతున్న డెంగీ

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త**
గ్రేటర్ పారిశుధ్య నిర్వహణ గాడి తప్పుతోంది. పారిశుద్ధ్యం రోడ్ల మీదకు చేరి అన్ని ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. వేలాది మంది రోగాల బారిన పడి ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ – 2024లో హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలుపుతామన్న లక్ష్యం నీరుగారుతోనంది. గడిచిన కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా.. రహదారుల వెంట పేరుకుపోయిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. తరచూ చెత్త వేసే ప్రాంతాలు (గార్బేజీ వనరేబుల్ పాయింట్లు/జీవీపీ) జీహెచ్ఎంసీ పరిధిలో 2640 ప్రాంతాలను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వీటికి అదనంగా కొత్తగా జీవీపీ పాయింట్లు పుట్టుకొస్తున్నాయి. స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సరిగా జరగడం లేదు. ఈ నేపథ్యంలోనే పారిశుధ్యంపై ఫిర్యాదులు అధికం కావడం, ఇటీవల జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వయంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పారిశుధ్య నిర్వహణ ఏ మాత్రం బాగులేదని, తన డివిజన్‌లో చెతనత ఎత్తడంలేదని సబంధిత జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గత సోమవారం ఐఎఎస్‌ల బదిలీల సందర్భంలో పారిశుధ్య విభాగం అదనపు కమీషనర్ (నాన్ క్యాడర్) ఉపేందర్‌రెడ్డిని ప్రభుత్వం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌గా బదిలీ చేసింది. నాలుగు రోజులు గడిచినప్పటికీ కీలకమైన ఈ స్థానాన్ని ఎవరికీ అప్పగించలేదు. ఇదిలా ఉంటే గడిచిన నాలుగు రోజులుగా పారిశుధ్య విభాగానికి బాధ్యతలు స్వీకరించేందుకు అదనపు కమీషన్లు ముందుకు రావడంలేదు. శానిటేషన్ విభాగం బాధ్యతలు మాకొద్దు బాబోయ్ అంటూ దూరంగా ఉంటున్నారు. కేంద్ర కార్యాలయంలో ఉన్న ఉన్నతాధికారులు సైతం పారిశుధ్యం విభాగం మాకొద్దు అంటున్నారు.



గ్రేటర్‌లో చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా దాదాపు మూడున్నరేండ్ల కిందట డస్ట్‌బిన్‌లెస్ సిటీ పేరుతో చెత్త కుండీలను జీహెచ్ఎంసీ ఎత్తేసింది. వందకు వందశాతం ఇంటింటి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోల సంఖ్యను పెంచారు. సుమారు 5250 స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో 4886 కాలనీలోన్న 23 లక్షల గృహాల నుంచి రోజుకు 7వేల మెట్రిక్ టన్నులకు పైగా చెత్త సేకరణ జరగాలి. ఒకొక ఆటోకు సుమారుగా 500 నుంచి 600 ఇండన్లను కేటాయించి, చెత్త సేకరణ జరపాలి. కానీ గడిచిన కొన్ని రోజులుగా స్వచ్ఛ ఆటోల పనితీరు సరిగా ఉండడంలేదు. చాలా కాలనీలకు రోజూ స్వచ్ఛ ఆటోలు రావడంలేదు. రోజూ 100 స్వచ్ఛ ఆటోలు పనిచేయడంలేదని స్వయంగా గత కమీషనర్ రోనాల్డ్ రాస్ గుర్తించారు. నేటికీ స్వచ్ఛ ఆటోల పనితీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించింది. దీంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతున్నది.

స్వచ్ఛ సర్వేక్షణ్ – 2023లో హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలుపడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు చేపట్టి మెరుగైన ర్యాంకులను సాధించింది. స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా తడి, పొడి చెత్త వేర్వేరు, ఇంటింటి నుంచి చెత్త సేకరణ కాలనీ, బస్తీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యం, ఓడీఎఫ్‌కు చర్యలు, బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ చర్యలు, స్వచ్ఛతపై చైతన్య కార్యక్రమాలు, 50 మైక్రాన్ల కన్నా తక్కువ నిడివి ఉననన ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలు పక్కాగా చేపట్టింది. ప్రధానంగా చెత్త కుండీలు లేని నగరంగా హైదరాబాద్ తీర్చిదిద్దే క్రమంలో దాదాపు 22లక్షల గృహాలకు ఒక్కో ఇంటికి తడి, పొడి చెత్త సేకరణకు 44 లక్షల చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఇంటింటికీ చెత్త సేకరణకు 4500 స్వచ్ఛ ఆటో టిప్పర్లను వినియోగించారు. ట్రాన్స్ ఫర్ స్టేషన్లు, ఆధునిక వాహనాల వినియోగంతో వెరసి జీహెచ్ఎంసీకి బెస్ట్ సెల్ఫ్ సైస్టెనబులిటీ అవార్డుతో పాటు, 3 స్టార్ రేటింగ్ సిటీగా నగరం నిలిచింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెత్త నిర్వహణ పూర్తి గాడి తప్పింది. పైగా పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు స్వీకరించేందుకు ఏ ఒక్క అధికారి ముందుకు రాకపోవడం.. ఇప్పటి వరకు కీలక పోస్టును భర్తీ చేయకుండా ఉండటం జీహెచ్ఎంసీ పనితీరుకు అద్దంపడుతోంది. మహానగరంలో పాలన గాడి తప్పడంతో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయి.

## వ్యవసాయ కళాశాలలో ఏక్ పేడ్ మాకె నామ్

**అత్తాపూర్ జూలై6,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల, జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకె నామ్ కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్ ఆవరణలో శనివారం వివిధ రకాల మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ హాజరై మొక్కలను నాటి,పర్యావరణలో మొక్కల ప్రాముఖ్యతను తెలియజేశారు.మొక్కలను నాటడం కాదు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ నరేందర్ రెడ్డి, డా.మాధవి,సీనియర్ ప్రొఫెసర్ ,యూనివర్సిటీ హెడ్,హెల్త్ సెంటర్ ఇన్‌చార్జీ



డాక్టర్ పద్మవేణి,భోధన,భోధనేతర సిబ్బంది,హెల్త్ సెంటర్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ అధికారులు,వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నేడే గోల్కొండ బోనాలు

- ఆశాడమాసం అమ్మవారికి తొలి బోనం
- దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పట్టువస్త్రాల సమర్పణ
- పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు
- గోల్కొండ ప్రధాన రహదారుల వెంట ట్రాఫిక్ మళ్లింపు



గోల్కొండ కోటలో కొలువుదీరిన జగదాంబిక అమ్మవారు.

**మెహిదీపట్నం, జూలై 06, ప్రభాతవార్త :**
భాగ్యనగరం బోనాల ఉత్సవాలకు ముస్తాబైంది. ఆశాడమాసం అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. గోల్కొండ కోటలో కొలువైన శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి నేడు రాష్ట్ర ప్రభుత్వంచే దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మంత్రులు పట్టువస్త్రాలతో పాటు నజర్‌బోనాన్ని సమర్పించనున్నారు. ఈ బోనాల ఉత్సవాలలో జగదాంబిక అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు భాగ్యనగరం నుంచే కాకుండా జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో తరలివస్తుండడంతో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ప్రదాన రహదారుల వెంట ట్రాఫిక్ మళ్లింపు, సీసీ కెమెరాల ఏర్పాటు పటిష్టమైన పోలీస్ బందోబస్తు, తాగునీటి సదుపాయం వంటి వాటిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి బోనాల ఉత్సవాలు ప్రతిష్టాత్మకం కావడంతో అన్నిశాఖల అధికారులు ఇప్పటికే అప్రమత్తమై బోనాల ఉత్సవాల విషయాలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

**గోల్కొండ ప్రధాన రహదారుల వెంట ట్రిఫిక్ మళ్లింపు.**
గోల్కొండ ప్రధాన రహదారుల వెంట భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ముందస్తు చర్యగా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. భారికేడ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను మళ్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా నగర అడిషనల్ ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్, గోశామహల్ ట్రాఫిక్ ఏసీపీ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. షేక్‌పేట్ నుంచి గోల్కొండ కోటకు వచ్చే వాహనదారులను బంజార దర్వాజ వద్ద, లంగర్‌హౌస్ నుంచి గోల్కొండకు వచ్చే వాహనదారులను ఫతేదర్వాజ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి దారిమళ్లించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూస్తున్నారు.

**పటిష్టమైన బంధోబస్తును ఏర్పాటు చేసిన పోలీసులు.**
గోల్కొండ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ పోలీసులు పటిష్టమైన బంధోబస్తును ఏర్పాటు చేశారు. సౌత్ అండ్ వెస్ట్ జోన్ డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 650 మంది పోలీసులు బంధోబస్తులో పాల్గొనగా ఇందులో 4 ఏసీపీలు, 25 మంది సీఐలు, 55 మంది ఎస్ఐలు ఉన్నా రు. వీరితో పాటు ప్రత్యేకంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్, మఫ్టీ పోలీసులు, అశ్వకదళాన్ని ఏర్పాటు చేశారు.

## ఫిలింనగర్ పరిధిలో పాత నేరస్థుల అరెస్ట్..

-పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు, వెండి రికవరీ..
-నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని అభినందించిన జూబ్లీహిల్స్ ఎసిపి



**పంజగుట్ట జూలై 6 (ప్రభాతవార్త):**
నగరంలో పలు ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడిన కరుడుగట్టిన నేరస్థులను ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసిరిమాండ్‌కు తరలించారు. ఫిలింనగర్ పోలీసు స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫనగర్‌కు చెందిన సయద్ ఆలీహుజాఫియా, అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ అజ్మల్ షరీఫ్‌లు పాత నేరస్థులు. వీరు నగరంలోని పలు పోలీసు స్టేషన్‌లపరిధిలో దాదాపుగా పది ప్రాంతాలలో తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. లాక్ బ్రేక్ చేసి దొంగతనాలుచేయడం వీరి పనిగా పెట్టుకున్నారు.శుక్రవారం సాయంత్రం టోలీచౌకి ప్రాంతంలో ఫిలింనగర్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్,కానిస్టేబుల్ జనార్ధన్‌లు తనిఖీలు చేస్తుండగా ఇరువురు బైక్‌పై అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. వీరు పోలీసులను చూసిపారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంబడించి చేజ్‌చేసి మరీ ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులవిచారణలో తాము దొంగతనాలకు పాల్పడిన విషయాన్ని అంగీకరించారు. తాము దొంగిలించిన సొత్తును బహదూర్‌పురాకు చెందినమహ్మద్ అహ్మద్ బియాబాని వద్ద ఉంచినట్లు తెలిపారు. పోలీసులు బియాబానీ ఇంటిపై దాడి చేసి అతనిని కూడా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 30 తులాల బంగారు ఆభరణాలు,45 తఉలాల సిల్వర్, 2సెల్‌ఫోన్‌లు, నేరస్థులు వాడినఎవంజెర్స్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫిలింనగర్ ఎస్‌హెచ్‌వో శ్రీనివాసులు పర్యవేక్షణలో, డిఐ జయరామ్ ఆధ్వర్యంలో నిందితులను పట్టుకున్న ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్స్ జనార్ధన్ నాయక్, హారీష్‌కుమార్‌లను ఏసీపీ అభినందించారు.

## అమ్మవారి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

-ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమ్మవారికి పోచంపల్లి చేనేత పట్టువస్త్రాలను సమర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

**సంజీవరెడ్డి నగర్, జూలై 6, ప్రభాతవార్త**
బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించా రు. ఈ నెల 9వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరగ నున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ఆలయ పరిసరాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించేందుకు లక్షలాదిమంది భక్త లు వస్తుంటారని, వారు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. అమ్మవారి కళ్యాణాన్ని ఆలయంలో లోపల నిర్వహించేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరు వాత ఆలయం ముందు, పక్కన రెండు భారీ రేకుల షెడ్డులను నిర్మించి ఆలయం ముందు రేకుల షెడ్డు క్రింద అత్యంత ఘనంగా వేలాదిమంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వివిధ ప్రాంతాలలో ఉన్నవారు కూడా అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించే విధంగా ప్రసారమాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగిందన్నారు. అమ్మవారి కళ్యాణానికి ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నందున పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలలో ఎలాంటి సీవరేజ్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ ఏసీపీ వెంకటరమణ, ఆర్అండ్‌బి ఈఈ రవీంద్రమోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, జిహెచ్ఎంసి డీసీ జగన్, ఈఈ ఇందిర, వాటర్‌వర్క్స్ జీఎం హరిశంకర్, ఈఓ అంజనీదేవి, ఆలయ చైర్మన్ కె.సాయిబాబాగౌడ్, ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, అమీ ర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, కొలను బాల్‌రెడ్డి, ఆలయ మాజీ కమిటీ సభ్యులు అశోక్‌యాదవ్, ఎస్సార్ నగర్ సీనియర్ సిటీజన్ కౌన్సిల్ సభ్య లు కె.సహదేవ్‌గౌడ్, కూతురు నర్సింహ, ఆంజనేయులుయాదవ్, కట్ట బలరాం, ఉమనాథ్‌గౌడ్, వనం శ్రీనివాస్, రాజేష్ ముదిరాజ్, పుట్టాల శేఖ ర్, బాస లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారికి పోచంపల్లి వస్త్రాలు..**
ఈ నెల 9వ తేదీన జరగనున్న శ్రీ బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం సందర్భంగా అమ్మవారికి పోచంపల్లి చేనేత పట్టువస్త్రాలను సమర్పించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో మగ్గంపై నేసిన వస్త్రాలను శనివారం పద్మశాలి సంఘం సభ్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో ఆలయ ఈఓ, చైర్మన్ సాయిబాబాగౌడ్, సూపరింటెండెంట్ హైమవతిలకు అందజేశారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో సమావేశమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 6, ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుని సచివాలయంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని చెరువులు, కుంటల్లో పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని, దోమలను నివారించాలని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలోని ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. అలాగే కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో నెలకొన్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, అరికెపూడిగాంధీ, మర్రి రాజశేఖర్‌రెడ్డి, వివేకానంద పాల్గొన్నారు.

## తాత్కాలిక ఉపశమనం కోసమే సిఎంల సమావేశం

### -బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:**

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంతో సంబంధం లేకుండా తాత్కాలిక ఉపశమన చర్యలుగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారని తెలంగాణ బిజెపి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ యూనిట్‌గా కాకుండా అప్రకటిన తెలంగాణ అనేది యూనిట్‌గా ఆంధ్రకు 58శాతం, తెలంగాణకు 42శాతం ఆస్తులు, అప్పులు విభజన చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ ఆంధ్రాలో విలీనం కాకముందే బీదర్ ,గుల్బర్గా, రాయచూర్, నాందేడ్, జాలా, పర్బని, ఔరంగాబాద్ వంటి ఏడుజిల్లాలతో దేశంలోనే నెంబర్ వన్ ఆర్థిక పరిపుష్టితో ఉండేదని గుర్తుచేశారు. ఆతర్వాత ఆంధ్రలో విలీనం చేసుకున్న ఇక్కడి వనరులను దోచుకుని అన్నిరకాల దోపిడీ చేసి నేడు హైదరాబాద్ ఆస్తులలో వాటా అడగడానికి ఎలాంటి హక్కుల లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ని తెలంగాణ వాదులను దూరం చేసి ,వాదం ఏనాడు ప్రాతినిధ్యం వహించని రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్కలతో చర్చలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈసమావేశంలో నాయకులు నీల వెంకటేష్, రాజేందర్ ముదిరాజ్, వేముల రామకృష్ణ, మధుసూధన్‌రావు, తిరుమలగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### -మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న నర్సాగౌడ్, సిద్దిరాములుగౌడ్ తదితరులు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి 5వేలకోట్ల నిధులు విడుదల చేయాలని మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములుగౌడ్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత వృత్తిని ఆధునీకరించాలని, గీతకార్మికులకు సేఫ్టీమేకులను అందించి ప్రమాదాలను నివారించాలన్నారు. అలాగే ప్రమాదభీమా 10లక్షల హామీని వెంటనే అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, జనగామా జిల్లాకు ఆయన పేరునుపెట్టాలన్నారు ఈసందర్భంగా ఈనెల 15నుంచి 30వరకు అన్నిజిల్లాల సమావేశాలను నిర్వహించి ఆగస్టు 18నుంచి 25వరకు పాపన్న జయంతి వారోత్సవాలు గ్రామ,గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వాఖ్యలు మానుకోవాలని లేకుంటే తగిన బుద్దిచెబుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింహులు గౌడ్, అధికార ప్రతినిధి బాలసాని సురేష్‌గౌడ్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు, రాగుల కిరణ్‌గౌడ్, మనోహర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్‌లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి



డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

**మైలార్‌దేవ్‌పల్లి, జూలై 6 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ చౌరస్తాలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు కలిసి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు ఎన్నడు మరువలేమని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 13 నుంచి 15వరకు హైలైఫ్ ఎగ్జిబిషన్

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** ఈనెల 13నుంచి 15వరకు హైటెక్సిటీలోని హెచ్ఐసిసి నోవాటెల్‌లో హైలైఫ్ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం బంజారాహిల్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నటీమణులు స్రవంతి చొక్కారపు, వేద్విక చేతుల మీదుగా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఫ్యాషన్ ప్రియులు, మోడల్స్ హాజరై ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. దేశంలోని అగ్రశ్రేణి జ్యువెల్లరీ డిజైనర్లు తయారు చేసినటువంటి ఆభరణాలు, లేటెస్ట్ ట్రెండ్, డిజైనర్ స్పెషల్స్, వెడ్డింగ్ ఫ్యాషన్స్ వివిధ రకాల ఫ్యాషన్స్ దుస్తులను ఈప్రదర్శనలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈకార్యక్రమానికి ఫ్యాషన్ ప్రియులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్ హక్కులసాధనకు సంఘటితం కావాలి

### సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్

**కేశంపేట, జూలై 6 ప్రభాతవార్త** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండారు ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు వినతి పత్రాలను సమర్పించాలని ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు వలికే ఆంజనేయులు పిలుపుని చ్చారు ఎన్నికల ముందు ముదిరాజులకు కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అభయహస్తం హామీలో భాగమైన ముదిరాజ్ బిసి-డి నుంచి బిసి-ఏకు మార్పును వెంటనే చేపట్టాలని జీవో ఎఎస్ నెం.15ను వెంటనే అమలు చేయా లని ఆయన డిమాండ్‌చేసారు. మదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, చెరువులు, కుంటలపై ముదిరా జులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలి. మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడానికి 1000 కోట్లు కేటాయించాలని కోరుతూ ఈ నెల 15వ తేదీ నుంచి 20వ వరకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మురిరాజ్ బిడ్డ పెద్ద ఎత్తున కదిలి ప్రతి మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ముదిరాజ్ యువత బాధ్యతాయుతంగా పెద్ద ఎత్తున పాల్గొని ముది రాజ్‌ల చిరకాల వాంచ అయినట్టువంటి బిసి-డి నుంచి బిసి-ఏకు సాధన కోసం కృషి చేయాలని ఆంజనేయులు ముదిరాజ్ పిలుపు నిచ్చారు.

## ఒక్లే పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన




మేడ్చల్‌లోని ఒక్లే పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**మేడ్చల్, జులై 6. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో అనుమతి లేకుండా నడిపిస్తున్న ఒక్లే ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశాడు. పట్టణంలోని ఒక్లే పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్లే ఇంటర్నేషనల్ పాఠశాలకు ప్రభుత్వ విద్యాశాఖ నుండి ఎలాంటి గుర్తింపు లేదని ఆరోపించాడు. అనుమతి కోసం పాఠశాల యాజమాన్యం చేస్తుకున్న ధరఖాస్తు చేసుకున్న పత్రంలో ఇంటర్నేషనల్ అనే పదమే లేదని అన్నాడు. పాఠశాలలో విద్యార్థులకు సరియైన సౌకర్యాలు లేవని, ముఖ్యంగా మూత్రశాల గదుల సక్రమంగా లేవని తెలిపాడు. నిబందనలకు విరుద్దంగా పాఠశాలను నిర్వహిస్తూ, తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్ ఇబ్బందుల పాలు కాకుండా అధికారులు చూడాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, బాలకిరణ్, బాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



గుండ్లపోచంపల్లిలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**మేడ్చల్, జులై 6. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుండ భానుచందర్, మహేష్, ప్రవీణ్ కుమార్ రవి, సుభాష్, సురేష్, జనార్ధన్, రాజు, మనోజ్, రాజేష్, నితిష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ ఆలయంలో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, జులై 6. ప్రభాతవార్త :** తల్లుల గౌరవార్థం ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్ మున్సిపాలిటీలో బిజెపి నాయకులు శనివారం మొక్కలు నాటారు. పట్టణంలోని గడిమైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో, 18 వ వార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు, నాయకులు కిషన్ రావు, సుధాకర్‌రెడ్డి, శ్రీనివా స్‌గౌడ్, శ్రీకాంత్, అవినాష్ చారీ, రాజు, శ్రీనివాస్ గౌడ్, మహేష్, అర్జున్, వంశీ విజయ్, రమేష్, సాయి, నరేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జులై 6, ప్రభాత వార్త:** విద్యార్థులు చక్కగా చదువుకుని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కౌన్సిలర్ బాల్‌రెడ్డి ఉచితంగా నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో బదిలీపై వెళ్లుచున్న టీచర్లు సంగీత, స్వప్న, ఎస్. మంజులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు స్థానిక నాయకులు గోకారపు ఆంజనేయులు, ఎ. బాల్‌రెడ్డి, సారాగల్ల రమేశ్ ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, దీప్తిరెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



జెండాలతో ప్రారంభానికి సూచనగా నందివనపర్తిలో వెలిసిన రియల్ వ్యాపారం వెంచర్

## రియల్ వ్యాపారుల్లో చిగురించినున్న ఆశలు

**యాచారం జూలై6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో యావత్ యువత సాదాసీదా వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పనిచేస్తూ ఏదో ఒక రకంగా ఆర్థికంగా అభివృద్ధి దిశగా పని చేసేవారు. గత రెండు సంవత్సరాలుగా వ్యాపారం నడవక అందులో అచి తూచి అడుగులు వేస్తూ ముందుకు సాగా లేకపోతున్నారు. భవిష్యత్తులో పూర్వ వైభవం వస్తుందని భావిస్తున్నారు. రియల్ వ్యాపారం ఎన్నడు ఒకే విధంగా ఉండకపోవడం తప్పని ఐదేళ్లు ఆర్భాటం ఐదేళ్లు శూన్యంలో ఉంటుందని అందుకే రియల్ వ్యాపారం అడుగడుగునా ఆలోచిస్తూ ముందుకు సాగుతున్నారు. వ్యాపారులు, గతంలో వర్షాలు పడి పంటలు బాగా పండితే అన్ని వర్గాల వారు ఎంతో సంతోషంగా గడిపేవారు నేడు కడియల పంట పండిస్తూ డిఎల్‌పైనే తెలంగాణ రాష్ట్రం అత్యధికంగా ఆధారపడి ఉంటుందని వ్యాపారవేత్తలు సామాన్య ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. భూములను కోనుగోలు చేసి పెట్టుబడి చేసిన వారు ఎవరు నష్టపోలేదని భావిస్తారు. గ్రామీణ ప్రాంతాలలో రియల్ వ్యాపారం భారీ ఎత్తున లాభాల బాటలు పడుతున్నాయి.

## మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి నివాలులర్పిస్తున్న నాయకులు

**యాచారం జూలై6, ప్రభాతవార్త :** యాచారం మండలంలో సంఘ సంస్కృత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు వర్ధంతి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మస్కు శ్రీను (బద్రి) ఉపాధ్యక్షుడు మస్కు అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతల సాయిలు, మాజీ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మహేందర్ ,మస్కు పవన్ కళ్యాణ్ ,మస్క్ అనిల్ కుమార్, ఎమ్మార్పిఎస్ యాచారం మండల ఇన్‌చార్జీ మూలి మహేష్, ఎమ్మార్పిఎస్ మాజీ అధ్యక్షుడు గోల్కొండ ప్రవీణ్ ,మస్కు ప్రవీణ్, చింతల బాలకృష్ణ, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళుతున్న ఉపాధ్యాయునికి సన్మానం



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్, జులై6, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బాపల్లితాండలో గత 6సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు గౌరారం గోపాల్‌కుగ్రామస్తులు శాలువ పూలదండలతో ఘనంగా సన్మానం చేశారు. బాపల్లితాండ పాఠశాల నుండి టేకులగడ్డతాండకు బదిలీపై వెళ్ళుతున్న సందర్భంగా అయన పాఠశాలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు సంతోష్‌నాయక్, మహేందర్‌సింగ్, రుక్యానాయక్, హీరునాయక్, భిక్యనాయక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మాణెయ్య



నియామకపత్రాన్ని అందజేస్తున్న లక్ష్మినారాయణ

**షాబాద్, జూలై 6, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడ గ్రామానికి చెందిన మద్దూరి మాణెయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా నరేడ్లగూడ గ్రామానికి చెందిన శ్రీశైలంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ శనివారం తెలిపారు. అనంతరం ఆయనకు నియామకపత్రాలను వారికి అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ....మాపై నమ్మకముంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై ఎప్పుడు పోరాడుతామన్నారు.

## దేశ ఐక్యతకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవితం అంకితం

### -బిజెపి సీనియర్ నాయకులు బాల్ రెడ్డి



**అత్తాపూర్ జూలై 6, ప్రభాతవార్త :** అఖండ భారతనికి ,దేశ ఐక్యతకు భారతీయులందరూ పాటు పడాలని చాటి చెప్పిన వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్ని రాజేంద్రనగర్ బిజెపి సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి బిజెపి కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి బొక్క బాల్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు ,ఇద్దరు ప్రధానులు ,రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదని కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన ముద్దుబిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. అఖండ భారతానికి, దేశ ఐక్యతకు నాంది పలికిన గొప్ప మేధావి అని ముఖర్జీ తన జీవితాన్ని దేశం ఐక్యత కోసం, దేశం ప్రగతి కోసం అంకితం చేశారని కొనియాడారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు పార్టీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విట్టల్ ,మోహన్ రెడ్డి, గోనే శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కర్ణాకల్ రాజ్పాల్, వంశీ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మీరాలంమండిలో శ్రీ మహంకాళేశ్వరి మహాభిషేకం

**చార్మినార్, జూలై 6 ప్రభాతవార్త :** పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర ఆలయంలో శనివారం మహంకాళేశ్వరి అమ్మ వారికి మహాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్బంగా ఆలయం కమిటి చైర్మన్ గాజుల అంజయ్య మాట్లాడుతూ లోక కళ్యాణార్ధం దేవాలయంలో అమ్మ వారికి మహాభిషేకం నిర్వహించామని తెలిపారు. అలంకార బ్రహ్మ శృంగారం ఆత్రేయ చార్యుల ఆధ్వర్యంలో వేద పండితులచే మహాభిషేకం, పూజ కార్యక్రమాలు జరిగాయి. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చంద్రబాబు రేవంత్‌ల భేటీ శుభ సూచకం

### -ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:**

తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో సమావేశం కావడం అభినందనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడినడ అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వంతో పాటు, పక్కన ఉన్న ఏపీ ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గత పదేళ్ళుగా 9వ షెడ్యూల్‌లోని 23అంశాలు ,10వ షెడ్యూల్‌లో 30 అంశాలు ఇప్పటివరకు ఏకాభిప్రాయం రాలేదని దీంతో విభజన అంశాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం సిఎం ఆస మస్యల పరిష్కారానికి ముందుకు రావడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు.

## బండ్లగూడను ఆదర్శ కార్పొరేషన్‌గా మారుస్తాం : ప్రకాశ్‌గౌడ్



బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో రూ.2.33కోట్లతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నార్సింగి, జూలై 5 ప్రభాతవార్త :** బండ్లగూడను ఆదర్శ కార్పోరేషన్‌గా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ కార్పోరేషన్‌లోని 1,5,13,21.వార్డులలో రూ.2.33.కోట్లతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను మేయర్ లతాగౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపిస్తున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేస్తుండడం వల్లనే గత 16.ఏళ్లుగా నాకు అండగా నిలుస్తు, నన్ను అసెంబ్లీకి పంపిస్తున్నారని తెలిపారు. ప్రజల మధ్యన ఉండే నాయకులను ప్రజలు ఎప్పుడూ తమ నేతలుగా ఎంపిక చేసుకుంటారని పేర్కొన్నారు. ఏ నమ్మకంతో ప్రజలు మమ్ములను తమ పాలకులుగా ఎంపిక చేసుకున్నారో, ఆ నమ్మకంను మరింత పెంచుకునేందుకు నాయకులు కష్టపడాలని సూచించారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పాలకులు ముందుండాలన్నారు. పదవులలో కూర్చున్న తరువాత ప్రజలను మరిచిపోతే ఎన్నికల్లో వాతలు పెడ్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అస్లాం, సాగర్‌గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్



**అత్తాపూర్ జూలై6, ప్రభాతవార్త :**

దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి, భారత ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలించిన స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని పేర్కొన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ పరిధిలోని అరంఘర్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా ఆయన బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్, వ్యవస్థాపక అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్, వనం నర్సింహ మాదిగ, మాజీ అధ్యక్షుడు గోల్కొండ రాజ్ కుమార్, మంత్రి చంద్రశేఖర్, పంబాల రాజు, పలుగుచెరువు మహేష్, దళిత నాయకులు పోయిల మోహన్ రావు, జాన్‌పాల్ ,నందిగామ నర్సింహ, రాంబాబు, సికందర్ ,మాధవులు, మహేందర్, రమేష్, బాబురావు, జంగయ్య, సంజీవ, గౌతమ్, సుమన్, ఎడ్లకాడి చంద్రశేఖర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట చెరువులో శవమై తేలిన గుర్తు తెలియని వ్యక్తి

**నార్సింగి, జూలై 6 ప్రభాతవార్త :**

గండిపేట చెరువులో ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గండిపేట జలాశయంలో కుళ్లిపోయిన మగ వ్యక్తి మృతదేహం కనిపిస్తుందని స్థానికులు నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను వెలుపలికి తీసి పరిశీలించారు. మృతుడు 40-45.సంవత్సరాల వయసు కలగి ఉంటాడని, ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవని, ఇతడు జలాశయంలో పడి 4-5.రోజులు అయి ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇతడు కాలకృత్యాలు తీసుకునేందుకు వచ్చి ప్రమాదవశాత్తు జలాశయంలో పడి మరణించాడా? లేక జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడా? అన్నది ఇంకా తెలియడం లేదని, మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మా ర్చురీకి తరలించామని, రిపోర్టు వచ్చాక అసలు నిజాలు తెలుస్తాయని పోలీ సులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఐస్‌క్రీమ్ విక్రయించే వ్యక్తి ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్, జూలై 5 ప్రభాతవార్త**

గుర్తు తెలియని కారణాలతో ఐస్‌క్రీమ్ బండి నిర్వహించే ఓ కార్మికుడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెరుకుపల్లికాలనీలో చోటుచేసుకుంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వీరారెడ్డి(35) ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. చెరుకుపల్లి కాలనీకి చెందిన బాలకృష్ణకు చెందిన ఇళ్లు శ్రీకాకుళంకు చెందిన శివఅనేవ్యక్తికి అద్దెకు ఇచ్చాడు. శివతోపాటు వీరారెడ్డికూడా అక్కడే నివసిస్తూ స్థానికంగా ఐస్‌క్రీమ్ బండిని నిర్వహిస్తూ వుండేవాడు. శివ వారంక్రితం యజమాని బాలకృష్ణకు చెప్పి ఊరు వెళుతున్నానని చెప్పి వెళ్లిపోయాడు. గత రెండు రోజులుగా చుట్టుపక్కల వారికి బాలకృష్ణ వున్నఇంట్లోనుండి దుర్వాసన వస్తుండటంతో సమాచారం ఇచ్చారు. అందరూ కలిసి తన ఇంట్లో అద్దెకు వుంటున్న గదిబయలనుండి చూడగా గదిగనుండి రక్తం బయటకు వచ్చినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందిండంతో పోలీసులు గదితలుపులు పగలగొట్టి చూడగా గదిలో వీరారెడ్డి ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తిం చారు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

**నాచారం, జులై 6 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని స్వాదీనం చేసుకున్న సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గంగాధర్ రెడ్డి కథనం ప్రకారం. మల్లాపూర్ జనప్రియ బస్టాప్ వద్ద సుమారు 35 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీకి తరలించారు. ఆచూకి తెలిసిన వారు నాచారం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

## మైనంపల్లితోనే మల్కాజిగిరి అభివృద్ధి

### మైనంపల్లిని విమర్శిస్తే సహించేది లేదు : కాంగ్రెస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మల్కాజిగిరి, జూలై 6 ప్రభాతవార్త :** మైనంపల్లి అభివృద్ధికి అడ్డుపడుతున్నారంటే సహించేది లేదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం ఆనంద్‌బాగ్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో మైనంపల్లి హనుమంతరావు చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని నాయకులు మైనంపల్లి మీద బురదజల్లేందుకు తప్పుడు ఆరోపణలతో అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరైనది కాదని ఇలాంటి తప్పుడు మాటలు ముందు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గతంలో కాంట్రాక్టర్లకు బిల్లు రానప్పుడు మైనంపల్లి హనుమంతరావు అండగా నిలబడి బిల్లులు ఇప్పిస్తానని భరోసా ఇచ్చి అభివృద్ధి పనులు చేపించారని అలానే ఆర్టీసీ కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులకు కాంట్రాక్టర్ పనులు చేయకపోవడంతో భరోసా ఇచ్చి పనులు చేయమని చెపితే దానిని మేము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్టీసీ కాలనీ ఎమ్మెల్యేకు ప్రజలనుంచి జరిగిన నిరసనను దాడిగా చిత్రీకరించి మైనంపల్లి పై బురదల్లితే సహించమని మైనంపల్లి పుణ్యాన గెలిచిన కార్పొరేటర్లు మైనంపల్లిని విమర్శిస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, జిఎన్‌వి సతీష్‌కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, బి శ్రీనివాస్, మోతే సాయికుమార్, సంతోష్ రాందాస్, వినోద్‌యాదవ్, వైనాల ప్రవీణ్, హరిగౌడ్, వినయ్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు ఇందిరాప్రియదర్శిని, చెన్నారెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ మారుతీనగర్ ఓపెన్ ల్యాండ్‌ను కాపాడాలని బిజెవైఎం వినతి



అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, జూలై 6 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ గ్రామ సర్వే నెంబర్లు 80, 81, 82లలోనున్న మారుతీనగర్ కాలనీలో కబ్జాకు గురైన ఓపెన్ ల్యాండ్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించాలని కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన యువమోర్చా నాయకులు, కార్యకర్తలతో కలిసి అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీకి సంబంధించిన ఓపెన్ ల్యాండ్‌లో భారీ ఎత్తున భవన నిర్మాణాలు జరుగుతున్నాయనీ ఈ నేపథ్యంలో పూర్తి స్థాయిలో విచారణ చేయించి ఓపెన్ లా ౯ండ్‌ను కాలనీ ప్రయోజనాలకు ఉపయోగపడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ప్రవీణ్‌గౌడ్, ఎగిరిశెట్టి సైదులు, ఎస్.లక్ష్మణ్, టి.సతీష్ నంద, శివ ప్రసాద్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత నేత ఎల్లయ్య మృతి బాధాకరం: తీగల

**సరూర్‌నగర్, జూలై 6 ప్రభాతవార్త:** జిల్లెలగూడ పాత గ్రామ పంచాయతీ పరిధిలో సీనియర్ దళిత నాయకుడు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్మిని ఎల్లయ్య మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లయ్య మృతి సమాచారం తెలుసుకున్న ఆయన అంబేద్కర్‌నగర్‌కు విచ్చేసి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తీగల వెంట అంబేద్కర్‌నగర్ అధ్యక్షుడు బైగళ్ళ ఓం ప్రకాశ్, సీనియర్ నాయకుడు దోమలపల్లి కుమార్, వై.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శ్రీనిలయవాసి కవి రాంచందర్‌కు డాక్టరేట్

**సరూర్‌నగర్, జూలై 6 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ శ్రీనిలయ టౌన్‌షిప్ నివాసి, ఉపాధ్యాయుడు, కవి మల్లెకేడి రాంచందర్‌కు డాక్టరేట్ పురస్కారం లభించింది. గిరిజన జీవన చిత్రణ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధన డాక్టరేట్‌కు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్‌ను ప్రకటించింది. రాంచందర్‌కు డాక్టరేట్ లభించడంపై హర్షం వ్యక్తం చేసిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్, స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, శ్రీనిలయ కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, రాందాస్ తదితరులు ఆయనను అభినందించారు.

## టిటిడిపిని బలోపేతం చేయడానికి కృషి



కోటేశ్వరరావును సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

**మలక్‌పేట, జూలై 6 ప్రభాతవార్త :** తెలంగాణాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గొనుగుంట్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట జనప్రియ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా మలక్‌పేటలో జరిగిన కార్యక్రమంలో మలక్‌పేట ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.శివరాజ్ తదితరులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దిల్‌సుక్‌నగర్ సాయి చైతన్య ప్రిన్సిపల్ సురేష్, నాయకులు పగిళ్ల నర్సింగ్, రామకృష్ణ, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి

**నేరెడ్‌మెట్, జూలై 6 ప్రభాతవార్త :** భారత తొలి ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని నేరెడ్‌మెట్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనగారిన ప్రజల కొరకు పార్లమెంటులో ప్రసంగించి వారి హక్కులను సాధించిన మహనీయుడన్నారు. పేదల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి వారి అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు కేశపాగ రామ్‌చందర్, సిబియన్ కాలనీవాసులు కాశయ్య, ఎండీ భాష, క్రిష్ణ, పల్లె నర్సింహ్మా, కనకరాజు, వసులాది నరసింహ్మా, గిరిబాబు, క్రిష్ణపసుల, నడుమింటి శివ, అబ్బసాయిలు, గుగిల ఘుంగదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శనలు




మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, జూలై 6 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ గురువు జిఎస్ వాసు శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నృత్యం, బ్రహ్మాంజలి, దేవిస్తుతి, జతిస్వరం, జనుత శబ్దం, నమశ్శివాయతేయ్, బో శంభో, తరంగం తదితర అంశాలను కళాకారులు దీక్షిత, వర్ణిక, సాయి ప్రణవి, హర్షిత, రూపశ్రీ, లాస్య, మల్యాశ్రీ, శ్రీ శరణ్య, సహస్ర, ఆనంద్, తనుశ్రీ తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా వారాహిదేవి నవరాత్రులు ప్రారంభం



సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

**ఎల్.బి.నగర్, జూలై 6 ప్రభాతవార్త:** ఆర్కేపురంలోని కుర్తాల పీఠం వారాహి సమేత శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో శ్రీవారాహిదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 6వ తేదీ నుంచి 14వ వరకు వారాహిదేవి నవరాత్రిఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాసరావు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం విశేష అభిషేకము, మహిళలతో కుంకుమార్చన, సాయంత్రం పారాయణం, లలితా, విష్ణు సహస్రనామాలు, సౌందర్యలహరి, హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహానక్షత్ర హారతులు. లక్షబిల్వార్చన, లక్షపుష్పార్చన తదితర కార్యక్రమాలు ఉత్సవాలలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విట్టల్‌శర్మ, సాయికుమార్‌శర్మ, అరుణ, హేమ, విజయలక్ష్మి, సుగుణ, భవాని, అవనిక తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున మాంటిస్సోరిలో ఫ్రెషర్స్ డే




ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, చిన్నారులు

**వనస్థలిపురం, జూలై 6 ప్రభాతవార్త :** హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఛైర్‌పర్సన్ గుమ్మకొండ రజనీవిఠల్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త విద్యార్థులు పాత విద్యార్థులతో కలిసి పోవడానికి ఈ ఫ్రెషర్స్ డే దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని ఆమె సూచించారు. తమ విద్యాసంస్థలలో విద్యా బోధనతో పాటు ఇతర అంశాలకు కూడా తగినంత ప్రోత్సాహం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయిలో మాంటెస్సోరి విధానంలో థీమ్ బేస్డ్ బోధనతో పాటు ప్లే వే విధానాలు అవలంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, ప్రిన్సిపాల్ విజయకుమార్‌రావు, ఇన్చార్జీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన : కమిషనర్




పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అమరేందర్‌రెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, జూలై 6 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలో అన్నీ వార్డులలో పారిశుద్ధ్య పనులను పుర కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని, జూట్ బ్యాగ్‌లను ఉపయోగించాలని, ఇంటింటికి చెత్త సేకరించే ఆటో లకు మాత్రమే చెత్తను, వేరు చేసి ఇవ్వాలన్నారు. చెత్తను బయట వేయరాదన్నారు. రోడ్డుకిరువైపుల పొదలను తొలగించి, గుంతలను పూడ్చి రోడ్లను చదును చేయాలన్నారు. ప్లాస్టిక్ సేకరణ, రోడ్లను శుభ్రపర్చుట, ఫాగింగ్ చేయుట, దోమ లార్వాను నివారించే రసాయనాలను పిచికారి చేసే కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ సత్యనారాయణ, ఏ ఈ ఈ మల్లికార్జున్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇఇ హరీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివలింగం, మహేష్, జగదీష్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగాసిటీ హైస్కూల్‌లో పెరెంట్స్‌డే వేడుకలు

**హయత్‌నగర్, జులై 6 ప్రభాతవార్త:** హయత్‌నగర్‌లోని మెగాసిటీ ఉన్నత పాఠశాలలో పెరెంట్స్‌డే సెలబ్రెషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండులు ఆటపాటలతో అందరినీ అలరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాఠశాల అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ సంకోజువాసు మాట్లాడుతూ పిల్లలను తయారు చేయడంనుంచి ఉద్యోగాలు చేసేవరకు తల్లిదండ్రులు పని ఒత్తిడిలో ఉంటారని వారికి మానసికోల్లాసాన్ని కల్పించడంకోసం పెరెంట్స్‌డేను నిర్వహించినట్లు వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులపట్ల గౌరవంగా మసులుకోవాలని, వారి సేవను పరమావధిగా భావించాలని సూచించారు. అనంతరం ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులు, తల్లిదండ్రులకు బహుమతులు అందించారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : కాకుమాను సునీల్

**తుర్కయంజాల్, జూలై 6 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 18వ వార్డు భవానిపురంకాలనీలో రూ.9 లక్షల రూపాయలతో నూతనంగా సిసి రోడ్డు పనులకు కౌన్సిలర్ కాకుమాను సునీల్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కాలనీల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఛైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి అధికారుల సహకారాలతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో టి.రవికుమార్, ఆర్.రామయ్య, సుధాకర్, ప్రకాష్, బి.రాజు, ప్రకాష్, కిరణ్, సూర్యనారాయణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రేషన్‌షాపులు భర్తీ చేయండి : పరమేశ్వర్‌రెడ్డి



మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జూలై 6 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రేషన్ షాపులు భర్తీ చేయాలని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కార్పొరేటర్ దర్పల్లి.రాజశేఖర్‌రెడ్డితో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రేషన్‌షాపులను వెంటనే భర్తీ చేయాలని, డీలర్లను నియమించకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత మెరుగుపర్చాలని కోరారు. ప్రస్తుతం రేషన్‌షాపులకు డీలర్లు లేరని, జనాభాకు అనుగుణంగా కొత్త రేషన్‌షాపుల సంఖ్య పెంచాలని ఆయన కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ముందుగానే పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్‌ను అరికట్టవచ్చు : డా. కమల




ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య బృందం

**నాచారం, జులై 6 ప్రభాతవార్త :** ముందుగానే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్‌ను అరికట్టవచ్చని ఇఎస్ఐ హాస్పిటల్ సూపరెండెంట్ డా. కమల పేర్కొన్నారు. రోటరీ క్లబ్ బంజారా హిల్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం నాచారంలోని ఈఎస్ఐ హాస్పిటల్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరాన్ని డా. కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరెండెంట్ డా. కమల మాట్లాడుతూ ఎక్కువగా మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరానికి ఒకసారి వ్యాది నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే మంచిదన్నారు. ఈ సందర్భంగా పలువురువురు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు డా.అనిత పాటిబండ్ల, కార్యదర్శి కె.వి.మూర్తి, డైరెక్టర్ వజయపాల్ రెడ్డి, నాచారం ఆర్ఎంఓ. డా. వీణారాణి, వైద్యులు సావిత్రి, ఫణి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేస్ కార్బెట్, వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి : వింజమూరి రాఘవాచారి



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రాఘవాచారి

**సైదాబాద్, జూలై 6 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి వినతిపత్రం అందజేశారు. తమిళనాడు తరహాలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, జిఓ 272ను సవరించి రాష్ట్రంలో అమలు చేయాలని, పుస్తె మెట్టెలను జ్యూవెలరీ దుకాణ దారులు కాకుండా స్వర్ణకారులే తయారు చేసే విధంగా జివో తేవాలని, 50 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులకు పెన్షన్ ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి, సహాయ కార్యదర్శి పతకమూరి రమేష్ చారి, గౌరవ సలహాదారులు గౌరోజు రత్నమాచారి, జివి రమణ, నారాయణదాసు, సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి : సిపిఐ నాయకులు



నమస్తే తెలంగాణ ప్రతులను దహనం చేస్తున్న సీపీఐ శ్రేణులు

**హయత్‌నగర్, జులై 6 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామపరిధి పాపయ్యగూడలోని పేదల గుడిసెలపై నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన కథనాలు పూర్తి అవాస్తవమని సీపీఐ నాయకులు పత్రిక తీరుపై మండిపడ్డారు. ఈ మేరకు శనివారం పాపయ్యగూడ భూదాన్ భూమి గుడిసెవాసుల సమక్షంలో పత్రిక ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్రసమితి సభ్యులు యాదిరెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భూదాన భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారని ఆనాడు లేని అవినీతి ఇప్పుడెక్కడినుంచి వచ్చిందన్నారు. వెయ్యిరూపాయలకు చదరపు గజం భూమి అంటూ వాలంటీర్లపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటన్నారు. నిరాధార ఆరోపణలు చేసినందుకు గుడిసెవాసులకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కాలనీ పేరుతో బీఆర్ఎస్ నాయకులు భూదాన భూమిలో పట్టాల పేరుతో ప్రొసీడింగులు ఇచ్చి కోట్లాదిరూపాయల వసూలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 18 నెలలుగా సదరు భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రజలు చాలీ చాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నా... ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు అమలు చేయలేదన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలను విచారించి అర్హులకు ఇళ్ల స్థలాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్న సమయంలో గుడిసెవాసులపై తప్పుడుప్రచారం చేయడం తగదని అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామిడి శేఖర్‌రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, హరిసింగ్‌నాయక్, నర్సింహ, యాదగిరి, నవనీత, అరుణ పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జూలై 6 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం జిల్లా ఇంచార్జీ మంత్రి డి.శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని, ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, గోపినాద్, కృష్ణారావు, వివేకానందగౌడ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ దొబీఘాట్‌లో మౌలిక వసతులకు కృషి : ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ



దొబీఘాట్ వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం తదితరులు

**ఎల్.బి.నగర్, జూలై 6 ప్రభాతవార్త:** నాగోల్ గ్రామంలోని రజక వృత్తిదారుల దొబిగాట్లో మౌలిక వసతుల కోసం కృషి చేస్తామని ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం పేర్కొన్నారు. శనివారం ఆయన ధోబిగాట్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిలిచిపోయిన పనులు పూర్తి చేయడానికి రూ.10లక్షలు నిధులను రెండు విడుతాలుగా మంజూరీ చేసి దొబీ ఖానాలు, మంచినీరు, విద్యుత్తు, బాత్రూంలు, హైమాస్ట్ లైట్, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటును తన సొంత నిధులతో అతిత్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి మధు, ప్రధానకార్యదర్శి బి.మహేందర్‌నాథ్, బొడ్డుపల్లి సహదేవ్, శ్రీనివాస్, లక్ష్మమ్మ, రాధా, నాయకులు బద్దం ధనంజయగౌడ్, పల్లె సీతారాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : భాగ్యలక్ష్మి



విద్యార్థు తో కలిసి మొక్కలు నాటుతున్న భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, జూలై 6 ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంకోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడి అమ్మ పేరుతో ఒక మొక్క అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రధాని పిలుపుమేరకు డివిజన్‌లోని ఫ్రెండ్స్ కాలనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కను నాటి దాని కాపాడుకుంటే తిరిగి మనల్ని అమ్మలాగా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్, నాయకులు సండది సురేందర్‌రెడ్డి, ప్రవీణ్, రాముయాదవ్, సంతోష్, ఉమేష్, మల్లేష్, జిహెచ్‌ఎంసి సూపర్‌వైజర్ కృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్క నాటండి: కార్పొరేటర్ శ్వేత



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 6 ప్రభాతవార్త:** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలన్న ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శనివారం వైశాలినగర్ వాటర్ వర్క్స్ కార్యాలయం పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణా బాధ్యతను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుష్మ, ఫక్రుద్దీన్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, ప్రదీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బిజెఆర్ అడుగు జాడల్లో నడవాలి



బిజెఆర్‌కు నివాళులర్పిస్తున్న గిరీష్, శ్రీరాములు, రవి తదితరులు

**సరూర్‌నగర్, జూలై 6 ప్రభాతవార్త:** మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అడుగు జాడల్లో నడవాలని బాలాపూర్ దళిత నాయకులు తిమ్మని గిరీష్, నీరుడు శ్రీరాములు పిలుపునిచ్చారు. బిజెఆర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం బాలాపూర్‌లోని సంఘం ఆవరణలో జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు జొన్నాడ నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బొర్ర రవి, గురవని నర్సింగ్ రావు, పగడాల ఉమేష్, ఇబ్రాం యాదగిరి, సంఘం ఉపాధ్యక్షుడు గూడూరు నాగార్జున, సంయుక్త కార్యదర్శి క్యారగారి శ్రీధర్, కోశాధికారి కిన్నెర అనిల్, బార్కాస్ చందు తదితరులు పాల్గొన్నారు.